
# సత్యవాక్యము



# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

MAR - 2011

సంవత్సర చందా రూ. 50/-

## మీకొక గొప్ప సదవకాశం

సత్యవాణి ద్వారా ప్రచురింపబడిన అత్యంత విలువైన పుస్తకములు 15 రకములు ఇప్పుడు లభ్యమగుచున్నవి. వాటి నికర మూల్యము 500 రూ॥లు అగును. గాని మీరు 85/- రూ॥లు మాత్రమే మాకు M.O పంపి వాటిని ఉచితముగా పొందవచ్చును. బైబిల్ విద్యార్థులకు, బోధకులకు, తర్ఫీతుశాలలకు యిది గొప్ప సదవకాశం. ఈ రోజేమాకు వ్రాయండి M.O పంపించి పుస్తకములను పొందండి. మీ యింటిలో మినీ లైబ్రరీని స్థాపించండి.


Satya Vani

# 7-9-35, Sambamurty Street,

Kakinada - 533 004

Ph : 0884- 2363722

# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

P.o. Box -80, Kakinada, A.P. 533 001
Ph : 0884 - 2363722

Editor :
**Joshua Gootam**

*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి - 31 | మార్చి - 2011 | సంచిక - 8


## బైబిలును ఎప్పుడు చదవాలి ?
## (When to Read the Bible)

బైబిలును దేవుడే మానవులకు లిఖించి యిచ్చారు. అది దేవుని వాక్యం. గనుక మనం దానిని చదువుట యందును ధ్యానించుట యందును ఆసక్తి కలిగి యుండాలి. అయితే దేవుని గ్రంధమును మనం ఏయే వేళలలో, ఎప్పుడెప్పుడు చదవాలి?

బైబిలును మనం ప్రతి దినము చదవాలి. దివారాత్రులు దానిని ధ్యానించు వాడు ధన్యుడు అని దావీదు మహారాజు వ్రాసాడు. మనకున్న సమయాన్ని బట్టి వీలైనంత ఎక్కువ అధ్యాయములను చదవాలి. అయితే అందరికీ ఈ అవకాశము దొరుకక పోవచ్చు గనుక మనం కనీసం రోజుకు ఒక అధ్యాయాన్నైనా చదవాలి. అట్లు చదివితే అపవాది మన జీవితాల నుండి దూరంగా యుంటాడు. బెరయ అను పట్టణములోని ప్రజలు ప్రతి దినము లేఖనములను పరిశోధించేవారు. గనుక వారు ఘనులని పిలువబడిరి (అపొ.కా. 17:11).). మన శరీరాలకు అను దినం భౌతిక ఆహారమెట్లు అవు

సరమో అట్లే మన ఆత్మలకు అను దినం దేవుని వాక్యం అవసరం. అది ఆత్మీయా హారం. "నీతి కొరకు ఆకలి దప్పులు గలవారు ధన్యులు, వారు తృప్తి పరచ బడుదురు" (మత్తయి 5:6). మనము రక్షణలో ఎదుగు నిమిత్తము నిర్మలమైన వాక్యమను పాలను అక్షేపించాలని అపో. పేతురు హెచ్చరించాడు (1 పేతురు 2:1).

క్రైస్తవులైన తరువాత అనుదినం బైబిలును చదువకపోతే ఆత్మీయంగా మనము ఎదుగలేము. ఒక శిశువు జన్మిం చిన తరువాత మొదట్లో పాలు త్రాగినా, తన శరీరం అభివృద్ధి జెందేకొలదీ బలమైన ఆహారము గైకొనును. అట్లే ఒకడు క్రైస్తవుడైన తరువాత మొదట్లో. లేఖనముల నుండి ప్రాధమిక సంగతులను గ్రహించినా, కాలము గడచుకొలది అతడు దానిలోని లోతైన భావములను గ్రహించు కోగలడు. విచారం యేమంటే, కొందరు ఆ రీతిగా అభివృద్ధిజెందుటలేదు. హెబ్రీ పత్రిక లేఖకుడు ఇట్లనుచున్నాడు: "కాలమును బట్టి చూచితే మీరు బోధకులుగా ఉండవలసిన వారై యుండగా, దేవోక్తులలో మొదటి మూల పాఠములను ఒకడు మీకు మరల బోధింపవలసి వచ్చెను మీరు పాలు త్రాగవలసిన వారే గాని, బలమైన ఆహా రము తినగలవారు కారు. మరియు పాలు త్రాగు ప్రతివాడును శిశువే గనుక నీతి వాక్య విషయములో అనుభవము లేనివాడై యున్నాడు. వయస్సు వచ్చినవారు (లేక రుచి చూచిన వారు) అభ్యాసము చేత మేలు కీడులను వివేచించుటకు సాధకము చేయ బడిన జ్ఞానేంద్రియములు కలిగియున్నారు గనుక బలమైన ఆహారము వారికే తగును" (హెబ్రీ 5:12-14).

మీరు సంతోషముగా యున్నప్పుడు బైబిలును చదవండి. "సమస్త దేశము లారా, యెహోవాకు ఉత్సాహగానము చేయుచు ఆయన సన్నిధికి రండి" (కీర్తన 100). మీరు దు:ఖములో యున్నప్పుడు బైబిలును చదువండి "దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనముల చేత కృతజ్ఞతా పూర్వకము గా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానము నకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును" (ఫిలిప్పీ 4:6,7). మీరు శోధింపబడిన ప్పుడు దేవుని వాక్యమును చదువండి. ఆయనను శోధించుటకు వచ్చిన అపవాది ని యేసు ప్రభువు లేఖనముల వలన జయించారు (మత్తయి 4:1-11). మీరు దేవుని ఆరాధించుటకు వెళ్లినప్పుడు బైబిలును చదువండి. మీకు సమయం దొరికినప్పుడెల్లా దేవుని వాక్యాన్ని చదు వండి.

మనం బైబిలును ఎందుకు చద

వాలి? అది దేవుని వాక్యం గనుక దాన్ని మనం చదువాలి. మనలను భూలోకం నుండి పరలోకం తీసికొని వెళ్లే మార్గదర్శి గనుక బైబిలును చదవాలి. "నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది. "నీవాక్యములు వెల్లడి అగుట తోడనే వెలుగు కలుగును. అవి తెలివిలేని వారికి తెలివి కలిగించును" (కీర్తన 119:105, 120). దేవుని వాక్యము మనలను సత్యమునందు ప్రతిష్ఠ చేయును. యేసు తన్ను వెంబడించు వారి కొరకు ప్రార్థించుచు, "సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము, నీవాక్యమే సత్యము" అని చెప్పారు (యోహాను 17: 17).

దేవుని వాక్యమైన బైబిలు సమాధాన పరచును, అది దేవుని మానవుని సమాధానపరచు వాక్యము. అందువలన దినదినము మనము దానిని చదువాలి, ప్రకటించాలి. అపొ.పౌలు ఇట్లు చెప్పాడు. "దేవుడు వారి అపరాధములను వారిమీద మోపక, క్రీస్తునందు లోకమును తనతో సమాధాన పరచుకొనుచు, ఆ సమాధాన వాక్యమును మాకు అప్పగించెను" (2 కొరింథీ 5:19).

బైబిలును మనం చదువునప్పుడు దాన్ని అర్థం చేసికొనుటకు గాను చదవాలి. మానవుని రక్షణయే బైబిలు యొక్క ముఖ్యోద్దేశము. యేసు క్రీస్తు ద్వారా దేవుని మహిమార్థము అది మానవుని రక్షణను చాటుచున్నది. రక్షకుడు రాబోవుచున్నాడని పాత నిబంధన చెప్పుచున్నది. ఆయన వచ్చియున్నాడని, నజరేయుడైన యేసే క్రీస్తని క్రొత్త నిబంధన చెప్పుచున్నది.

బైబిలును మనం భయ భక్తులతో చదవాలి. అది దేవుని వాక్యం దానిని సునాయాసంగా, చులకనగా ఎంచరాదు. దేవుని గ్రంధము ఇశ్రాయేలీయులకు చదివి వినిపించబడుచుండగా వారు నిలబడి యుండేవారు (నెహెమ్యా 8:5 చూడండి). దేవుని చిత్తాన్ని తెలిసికోడానికి బైబిలును మనం చదవాలి. మన హృదయం నిష్కపటమైనదైతే దాని ప్రాథమిక బోధలను సునాయాసంగా అర్థం చేసికోగలము. దాన్ని అర్థము చేసికోడానికి మనం తప్పక ప్రయత్నించాలి. దేవుని చిత్తాన్ని మనం తెలిసికొని దానికి లోబడే కొలదీ ఆనందభరితమైన సమృద్ధి జీవితాన్ని మనం ఆరంభింపవచ్చును. దేవుని చిత్తమును జరిగించుచున్నామని తెలిసికొనుటలోను, పరలోకము మనదగునని ఎరుగుటలోను మనకు గొప్ప సంతోషము కలుగును.

పరలోక నిరీక్షణ కలిగి మనం బైబిలును చదవాలి. ఏలయనగా అంత్య దినమందు దానిని బట్టియే దేవుడు మానవులందరికీ తీర్పు తీర్చును. యేసు ప్రభువు ఇట్లన్నారు: "నన్ను నిరాకరించి

నామాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును" (యోహాను 12:48).

నీవు యేసుప్రభువు నందు విశ్వాస ముంచావా? ఆయనే దేవుని కుమారుడని, మానవుల ఏకైక రక్షకుడని బైబిలు చెప్పుచున్నది. "నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును, నమ్మనివానికి శిక్ష విధింపబడునని" క్రీస్తు వాక్యము చెప్పుచున్నది (మార్కు 16:16).

యేసుప్రభువు నందు విశ్వాసముంచుము, నీ పాపముల విషయమై మారు మనస్సు పొందుము, యేసే దేవుని కుమారుడని నీ నోటితో ఒప్పుకొని పాప క్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొందుము, మరణములో నుండి జీవములోనికి దాటుము!! నీవు బైబిలును తెరచి యుంచితే పరలోక ద్వారములు నీకు మూయబడవు !!.

క్రైస్తవరుజువులు :

## వ్రాత ప్రతుల ఋజువు
## (Manuscript Evidence )

వేలకొలదిసంవత్సరముల క్రితము వ్రాయబడి, పలుమార్లు చే వ్రాతతో కాపీ చేయబడి మన వరకు అందియ్యబడిన గ్రంధాన్ని నమ్ముట జ్ఞానయుక్తమాయని అనేకులు భావిస్తారు.

బైబిలు ఎంతమట్టుకు నమ్మతగినది? యేసుక్రీస్తు పలికిన పలుకులు వాస్తవంగా ఆయనవేనా ? బైబిలు పొరబాట్లు లేని గ్రంధమనే నిర్ధారణమనకేమున్నది? శతాబ్ధముల తరబడి దానిని చేవ్రాతతో కాపీ చేసిన వారు ఏమైనా మార్పులు చేసి యుండలేదా? నేటి మన బైబిలు, ఆదిమ బైబిలు గ్రంధము ఒకటేనా ?.

ఇట్టి ప్రాముఖ్యమైన ప్రశ్నలకు జవాబిచ్చుటకు గాను ఈ పాఠములో పురాతన వ్రాత పత్రములు నుండి ఋజువులను పరీక్షించుదము.

**ఆదిమ లిఖిత పత్రములు :**

నేడు మనకు పాతక్రొత్త నిబంధ

నల యొక్క ఆదిమ లిఖిత పత్రములు (Original Documents)లేవు. వీటిని హస్తలిపి పత్రములు (autographs) అంటారు. ఈ హస్త లిపి పత్రములు ఆదిలో చాల సున్నిత పదార్థములపై వ్రాయబడినందున వేలకొలది సంవత్సరముల వాడుకలో అవి క్షీణించి, శిథిలమై పోయాయి. గాని నేడు మనకు వాటి కాపీలున్నాయి.

ఏ పురాతన వ్రాత పత్రము విషయములోనైనా ఈ సంగతి సత్యము. Homer, Plato, Julias Ceasar, Tacitus, Pliny the Younger అను పురాతన గ్రంధకర్తల యొక్క వ్రాత కాపీలను మాత్రమే నేడు మనం కలిగియున్నాము. ఆ కాపీల కాపీలు ఎన్నో నేడున్నాయి. ఇప్పుడు ప్రశ్నయే మంటే ఈ కాపీలు ఆదిమ వ్రాత ప్రతికి ఎంత దగ్గరగా యున్నాయి?

**గ్రంధముల వివరణ పరీక్ష ( The Bibliographic Test) :**

పురాతన వ్రాత ప్రతులన్నిటి యొక్క యదార్థత పరీక్షింపబడే విధానమును గూర్చి యిదివరలోనే మనం తెలిసికొన్నాము. అందులో గ్రంధముల వివరణ పరీక్ష ఒకటి. అది ఆదిమ వ్రాత ప్రతికిని, దాని మొదటి కాపీలకును మధ్యగడిచిన సమయాన్ని పరిగణలోనికి తీసికొంటాది. ఆ మధ్యకాలము ఎంత స్వల్పమయితే, కాపీలలో మార్పులు దొర్లాయనడానికి అంత తక్కువ అవకాశం ఉంటాది.

పురాతన వాఙ్మయంలో అన్నిటి కంటే క్రొత్త నిబంధనకు ఈ గ్రంధముల వివరణ పరీక్ష ఎక్కువ బలమునిచ్చుచున్నది గాని పాతనిబంధన విషయం యేమిటి? అదికూడ ఈ గ్రంధ వివరణ పరీక్షలో నిలబడునా?

**పాత నిబంధన పత్రములు :**

పాత నిబంధన యొక్క ఆదిమ వ్రాత పత్రములు (Original Manuscripts) క్రీస్తు పూర్వము 1430 నుండి 400 సంవత్సరముల మధ్య కాలములో వ్రాయబడెను. ఆదిమ వ్రాత ప్రతులు చినిగి పోగావాటి స్థానమున చేవ్రాతతో కాపీ చేయబడిన ప్రతులు తయారు చేయబడ్డాయి. Manuscripts అను మాటకు చేవ్రాతతో వ్రాయబడినది అని అర్థము. క్రీ॥శ 1440 వరకు అచ్చుయంత్రము కనుగొనబడలేదు. అంటే పాతనిబంధనలోని మొదటి పుస్తకములు 2800 సంవత్సరముల మట్టుకును చేవ్రాతతో కాపీ చేయబడుచు వచ్చాయి. ఇన్ని శతాబ్దములు తరబడి చేతితో పలు మార్లు కాపీ చేయబడిన ప్రతులలో పెద్దగా మార్పులు చేయబడలేదని మనకెట్లు తెలియును?

మొదటిగా, ఆదిమ హస్త లిపి

పత్రముల (autographs) దేవుని వాక్యమని గౌరవించబడేవి. గనుక కాపీ చేసేవారు ఎవ్విధమైన మార్పులు, పొరబాట్లు చేయకుండా జాగ్రత్తవహించే బాధ్యత గలిగి యుండిరి (ద్వితీ 4:2).

**లేఖకులకు కఠిన ప్రమాణములు (Strict Standards for Scribes): :**

యుగముల తరబడి హెబ్రీ వ్రాత ప్రతులు కాపీలు, కాపీలకు కాపీలు తయారు చేయబడుచుండగా, ఆదిమ ప్రతి ఎట్లున్నదో అట్లే కాపీ చేయు నిమిత్తము లేఖకులకు కఠిన ప్రమాణములు నెలకొల్పబడెను. ప్రతి వ్రాత ప్రతియొక్క ప్రతి పేజీకి సమానమైన వరుసలుండెను. ప్రతి పేజీలో యున్న మధ్య అక్షరము గుర్తించబడెను.

ఏ ఒక్క మాటగాని, అక్షరముగాని లేఖకుని జ్ఞప్తినుండి వ్రాయబడకూడదు. ఆదిమ పత్రములోని ప్రతి అక్షరాన్ని లేఖకుడు చూచి మాత్రమే వ్రాసేవాడు . ఆ లేఖకుడు దేవుని నామమును కాపీ చేయుచుండగా ఒకవేళ రాజు వచ్చినను, అతడు పైకి చూడకూడదు. కాపీ వ్రాయువాడు ఏ మాత్రం చిన్న పొరబాటు చేసినా, ఆ పేజీ అంతయు నాశనం చేయబడేది. క్రొత్త వ్రాత ప్రతి ఆదిమ ప్రతితో అన్ని విధాల సరిసమానముగా యుంటేనే, ఆమోదము పొందబడును.

ఆదిమ పత్రములు చూచి వ్రాసిన ఈ చేవ్రాత ప్రతులు ఒకే లాగున్నాయని లేఖకులు భావించినందున రెండింటికే సమానమైన అధికారం అనుగ్రహించబడేది, ఒక చెక్క బీరువాలో భద్రపరచబడేది. ఆ బీరువా 'ఘెనీజా' అని పిలువబడేది. అట్టి ప్రతులతో ఒక ఘెనిజా నిండిపోయినప్పుడు అపాత ప్రతులన్నీ కాల్చివేసేవారు, లేదా భూమిలో పాతి పెట్టేవారు.

అందువలన ఆదిమ హెబ్రీ వ్రాత ప్రతులు నేటికిని ఉన్నాయంటే ఆశ్చర్యపోవనవుసరం లేదు. ఇప్పుడు మనమధ్య పాతనిబంధన యొక్క 14,000 వేల వ్రాతప్రతులు (పూర్తిగాగాని, భాగములుగాని) ఉన్నాయి. అవన్నీ క్రీ॥శ 1000 సం॥ల లోపు తయారు చేయబడినవే. 1947కు ముందు క్రీ॥శ 900లో తయారుచే యబడిన హెబ్రీ బైబిలు ప్రతి వుండేది. అది పురాతన కాపీయే. దానిని మేసోరిటిక్ టెక్స్ట్ అనేవారు. మేసోరైటట్స్ అనేవారు యూదుల యొక్క లేఖకుల ఒక గుంపు. వారు 8వ 9వ 10వ శతాబ్ధములలో జీవించారు, పాత నిబంధన యొక్క పురాతన ప్రతులన్నీ నాశనం చేయబడ్డాయనీ, యూదుల లేఖనముల యదార్థతను పరిశీలించలేమనీ పండితులు నమ్మేవారు.

**మృత సముద్ర గ్రంథపు చుట్టలు (The Dead Sea Scrolls ):**గాని 1947

లో అరబీయువకుడొకడు తప్పిపోయిన తన గొర్రెను వెదకుచు మృత సముద్ర తీరమున కుమ్రాన్ దగ్గర తిరుగుచుండెను. అతడొక చిన్నరాయిని తీసికొని అక్కడున్న ఒక గుహలోనికి దానిని విసిరాడు. ఆరాయి గుహలో దేనినో బ్రద్దలు గొట్టిన శబ్దాన్ని విన్నాడు. అదేమిటో తెలిసికొన డానికి ఆ గుహలోనికి అతడు ప్రాకుచు వెళ్లి అతడు రాయి విసిరి పగులగొట్టిన ఒక పెద్ద జాడీని కనుగొన్నాడు. దానిలో గుడ్డతో చుట్టబడి యున్న చర్మపు చుట్టలను అతడు కనుగొన్నాడు.

ఆధునికకాలములో కనుగొనబడిన పురాతన వ్రాత ప్రతుల మహత్తర ఘట్టముగా అది వర్ణించబడినది. మృత సముద్రపు నైరుతి తీర భాగములో యున్న 11 గుహలలో నుండి 825 వ్రాతప్రతులు, 40,000 చెక్కడములతో యున్న ప్రతులు స్వాధీనం చేసికొనబడెను. మృత సముద్ర ప్రాంతములో కనుగొనబడిన వ్రాత ప్రతులలో పాత నిబంధనలోని ఎస్తేరు గ్రంధము తప్ప మిగతా అన్ని పుస్తకములు పూర్తిగా గాని, భాగములుగా గాని వున్నా యి.

మృత సముద్ర చర్మపుచుట్టలలో కీర్తనలు గ్రంధము 39 కాపీలున్నాయి . (22వ కీర్తన, సిలువను గూర్చినది కూడ అందులో వున్నది). మరియు యెషయా గ్రంధము 22 కాపీలున్నాయి. యెషయా గ్రంధం అంతాపూర్తిగ యున్నది. మేసోరిటిక్‌టెక్స్ట్‌లో యున్న కాపీలన్నికంటే అది వెయ్యి సంవత్సరముల పాతది, కుమ్రాన్‌లో దొరికిన యెషయాగ్రంధ చర్మపు చుట్టలలో 53వ అధ్యాయం, మెస్సీయను గూర్చిన ప్రవచన అధ్యాయము పూర్తిగా యున్నది.

మృత సముద్రపు చుట్టలలో హెబ్రీపత్రిక యొక్క వ్యాఖ్యానము లున్నాయి. ఆ చుట్టలలో అనేకములు హెబ్రీ భాషలోను కొన్ని అరమిక్ భాషలోను, మరికొన్ని గ్రీకు భాషలోను వున్నాయి.

క్రీ॥పూ 200 నుండి క్రీ॥శ 68 వరకు కుమ్రాన్‌లో యున్న ఎస్సీనుల గ్రంధాలయమునకు ఈ చర్మపు చుట్టలు బహుశ చెందియుండెను. యూదుల యొక్క మొదటి తిరుగుబాటు కాలములో రోమీయులు వారిపై దండెత్తినప్పుడు వారు ఈ గ్రంధపు చుట్టలన్నిటిని మృతసముద్ర ప్రాంతమున నున్న గుహలలో బహుశ దాచిపెట్టిరి.

**మృత సముద్ర గ్రంధ చుట్టల ప్రాముఖ్యత :**

పాత నిబంధన లేఖనములు వెయ్యి సంవత్సరములకు పైగా ఎవ్విధమైన మార్పులేకుండా మనకు అందియ్యబడెననుటకు మృత సముద్ర గ్రంధపు చుట్టలు నమ్మదగిన గొప్ప ఋజువు నిచ్చుచున్నాయి.

గ్లీసన్ ఆర్చర్ అనునతడు కుమ్రాన్

లో దొరికిన యెషయా గ్రంథపు చుట్టలు మేసోరిటిక్ ప్రతితో పోల్చిచూచి అక్షరానికి అక్షరం, మాటకు మాట 95 శాతం కరెక్ట్‌గా యున్నదని చెప్పాడు. మిగతా అయిదు శాతంలో యున్నవి చిన్నచిన్న అక్షర దోషము లేగాని అవియేవిధముగాను వర్తమాన భావ మును మార్చేవికాదు అని అతడు చెప్పాడు.

కుమ్రాన్ ప్రతులను, మేసోరిటెక్ ప్రతితో పోల్చిచూచుట వలన వందలాది సంవత్సరముల మట్టుకు లేఖనములు మార్పులు లేకుండా మనకు అందియ్య బడెననుటకు నమ్మదగిన తిరుగులేని ఋజువుగా యున్నది.

యేసుక్రీస్తు పాతనిబంధనలోని ఆయా ప్రవచనములు నెరవేర్చుటకు వందలాది సంవత్సరములకు ముందే ఆ ప్రవచనములు చెప్పబడెనని మృత సముద్ర గ్రంథపు చుట్టలు నిస్సందేహముగా నిరూపించుచున్నవి. అవి వాస్తవములు జరిగిపోయిన తరువాత వ్రాయబడి నవికావు. యేసుప్రభువు నిజంగా మెస్సీ య్యేయని ఇవన్నీ మనకు నిరూపించు చున్నవి.

**సెప్టూజెంట్ ప్రతి :**

సెప్టూజెంట్ ప్రతి కూడ బైబిలు యదార్థమని, నమ్మదగినదని నిరూపించు చున్నది.

వందల సంవత్సరముల కొలదీ యూదులు ఆసియా, ఆఫ్రికా, ఐరోపాలలో చెదిరిపోయి యుండిరి. కాలము గడుచుకొలదీ వారి సమాజ మందిర ములలో చదువబడుచున్న హెబ్రీ లేఖన ములను గ్రహించుకొనే శక్తిని వారు కోల్పోయారు. ఇశ్రాయేలులో కూడ బహిరంగముగా హెబ్రీ బాషలో యున్న లేఖనములను చదివిన తరువాత వాటి యొక్క భావార్ధమును అరామిక్ భాషలో చెప్పబడేది. దానిని Targum అనేవారు. అందరకూ అర్థమయ్యే భాషలో లేఖన ములు తర్జుమా చేయబడాలి. మధ్యధారా సముద్ర ప్రాంతములో అందరకీ అర్థమ య్యేది గ్రీకు భాష.

క్రీ॥పూ 250లో 70 మందిహెబ్రీ పండితులు ఈజిప్టులోని అలెగ్జాండ్రియా పట్టణమునకు పాతనిబంధనను గ్రీకు భాషలోనికి తర్జుమా చేయడానికి పంప బడ్డారు. వారు చేసిన తర్జుమాను సెప్టుజింట్ బైబిలు అందురు. సెప్టుజింట్ అనగా డెబ్బదియని అర్ధము. దాని రోమన్ నంబరు LXX).

క్రీస్తు రాక రెండు వందల సంవత్సరముల ముందు ఈ సెప్టూజింట్ తర్జుమా బైబిలును రోమా సామ్రాజ్య ములో యున్న గ్రీకు మాట్లాడే యూదులు ఎక్కువ వినియోగించేవారు. యేసు ప్రభువు, అపొస్తలులు కూడ ఈ సెప్టుజింట్ బైబిలు నుండి, హెబ్రీ బైబిలు నుండి కూడ తరుచు లేఖనములు

నుపయోగించేవారు.

సెప్టూజింట్ బైబిలులో పాత నిబంధనలోని 39 పుస్తకములన్నీ వున్నాయి. దానిలో పదకొండు అదనపు పుస్తకములును, దానియేలు ఎస్తేరు గ్రంధములకు అదనపు సంగతులు కలుపబడియున్నాయి. ఈ అదనపు పుస్తకాలను అపొక్రిఫ అని యందురు. ఆ మాటకు దాచబడినదని యర్థము. అవి యూదుల లేఖనములలో భాగము కాదు. నిబంధనలు మధ్యకాలములో (క్రీ॥పూ 400 నుండి క్రీస్తు వచ్చేవరకు) మత సంబంధ, చారిత్రక ఉపయోగార్థము అవి వ్రాయబడెను. ఈ అపొక్రిఫ (దాచబడిన) పుస్తకములు ఆత్మావేశ గ్రంధములు కావనియూదులు తలంచి వాటిని అట్లే ఎంచేవారు. అలెగ్జాంద్రియాలో యున్న యూదులు సయితము గ్రీకు భాషలో యున్న పాతనిబంధనను అంగీకరించారు. దానిలో ఈ అపొక్రిఫ గ్రంధములు లేవు, క్రొత్త నిబంధనలో చెప్పబడిన లేఖనములలో ఎక్కువ సెప్టుజింట్ బైబిలులోనివే. యేసుక్రీస్తుగాని, అపొస్తలులుగాని అపొక్రిఫ గ్రంధములు ఆత్మావేశ లేఖనములని గుర్తించలేదు. అవి ఉపదేశించడానికి పనికి వచ్చే ఆధారములేగాని అవి ఎన్నడు దైవావేశ గ్రంధములని ఎవరు గుర్తించ లేదు.

**సెప్టుజింటు యొక్క ప్రాముఖ్యత :**

సెప్టుజింటు బైబిలు యొక్క భాగములు నేడును కొన్ని వున్నాయి. అవి క్రీస్తు పూర్వము 200 సంవత్సరముల క్రితము తయారు చేయబడ్డాయి. అవన్నీ ఆదిమ ప్రతి తయారు చేయబడిన 50 సంవత్సరము లలోపే కాపీ చేయబడ్డాయి. మృత సముద్రపు గ్రంధ చుట్టలలో సెప్టుజింట్ (బైబిలు) భాగములు కూడా వున్నాయి. ఈ సెప్టుజింట్ బైబిలు ఎంత విలువైనదంటే, యేసును గూర్చి చెప్పబడిన ప్రవచనమలన్నీ ఆయన జన్మించక వందలాది సంవత్సరములకు ముందే ప్రవచింపబడెనని అది ధృవపరచుచున్నది.

**మెసోరిటెక్ టెక్ట్సుకును సెప్టుజింటుకును యున్న సంబంధము :**

సెప్టుజింటు బైబిలును మెసోరిటెక్ బైబిలు ప్రతులను ఒకదానితో నొకటి పోల్చిచూస్తే వాటిలో ఆశ్చర్యకరమైన ఏకత్వమున్నది ! ఆ రెంటి మధ్యయున్న వ్యత్యాసములు బహు స్వల్పమే. ఆ వ్యత్యాసములు హెబ్రీ వాడుక పదములను గ్రీకు భాషలోనికి తర్జుమా చేయుట వలన సంభవించినవే. మరియు హెబ్రీ భాషలోనికి తర్జుమా చేయుటలో సంభవించినవే.

అనేక సందర్భాలలో మృత సముద్ర గ్రంధపు చుట్టలు మేసోరిటిక్ ప్రతుల కంటే సెట్టుజింట్ ప్రతులకే సమీపముగా యున్నవి. దీనిని బట్టి మేసోరైట్ అను లేఖకులు హెబ్రీ పదములను ప్రజలు సరిగా పలుక

గల్గునట్లు అక్కడక్కడా అచ్చులను, హల్లులను చేర్చిరని అర్థమగుచున్నది.

ఆదిమ హెబ్రీ పత్రమే దైవావేశముచే లిఖించబడెనని గుర్తుంచుకొనుట ప్రాముఖ్యము. అదే గాని, లేఖకులు కలిపిన అచ్చులు హల్లులు గ్రీకు భాషలోనికి 70 మంది చేసిన తర్జుమా దైవావేశములు కావు. అందు వలననే తర్జుమాదారులు ఆదిమ హెబ్రీ గ్రీకు భాషలలో వ్రాయబడిన పత్రములతో సరిచూచుకొనుట అత్యవసరము. తద్వారా ఆదిలో దైవావేశముతో లిఖించబడిన లేఖనములను దోషరహితముగా ప్రచురించగలము. గ్రంథ వివరణ పరీక్ష Bibliographical Test లో పాతనిబంధన గొప్ప విజయ భేరిని మ్రోగించుచున్నది. మృత సముద్ర గ్రంథపు చుట్టలు, ఆదిమ హెబ్రీ హస్త లిపి పత్రముకు 200 సంవత్సరము లలోపే వ్రాయబడెను. సరిగదా సెప్టుజింట్ భాగములు ఆదిమ ప్రతికి 50 సంవత్సరముల దగ్గరలో తయారు చేయబడెను. అందువలన బైబిలు నమ్మదగినదనుటకిది గొప్ప బలమైన రుజువు. నేటి మన బైబిలు అన్ని విషయాల్లోను ఆదిమ ప్రతితో సమానమైనదే.

ఋజువులన్నీ పరీక్షించిన తరువాత సర్ ఫ్రెడరిక్ కాన్యాన్ ఇట్లు చెప్పాడు "నేటి క్రైస్తవుడు బైబిలును తన చేతబట్టు కొని, నిర్భయముగా నిస్సందేహముగా తాను నిజమైన దేవుని వాక్యమును చేతబట్టుకొని యున్నానని చెప్పవచ్చును. ఆ దేవుని వాక్యము తరతరములనుండి శతాబ్ధములనుండి ఏ మార్పులేకుండా మనకు అందియ్యబడియున్నది".

## దేవుని దయాళుత్వము
## (The Goodness of God)

పరమందొక దేవుడున్నాడు! ఆయన ఎట్లుంటారు? దేవుడు సర్వశక్తిమంతుడని ఇదివరకే తెలిసికొన్నాం. అంటే ఆయన కంటే ఘనమైన శక్తి యేదీ లేదు; ఆయన చిత్తము చొప్పున ఆయన ఏమైనా చేయగలరని దాని యర్థము. ఆయన శక్తి పరిమితిలేనిది.

నిరంకుశ పాలకుడు, బందిపోటు దొంగల నాయకుడు కొంతమట్టుకు అవధులు లేని బలాన్ని ప్రదర్శింప వచ్చును. అయితే దేవుడు నిరంకుశుడా? ఆయన సర్వశక్తి మంతుడు మాత్రమే అయితే ఆయన నిరంకుశుడుకావచ్చును. అయితే దేవుని యదార్థబయల్పాటు అయిన బైబిలు దేవుడు దయాళుడు, మంచివాడు అని బోధించుచున్నది. దీని అర్థమేమిటి?

పరిశుద్ధత్వము యొక్క నిర్వచనము :

ఏదైనా మంచి ప్రయోజనమునకు ఉపయుక్తపడునది మంచితనము అని సోక్రటీసు చెప్పాడు. ప్రతివాడు కోరుకొనేదేదో అదే మంచిదని గ్రీకులు చెప్పేవారు. ఘనమైనది మరియు అందమైనదని అరిస్టోటిల్ యనునతడు చెప్పాడు. ఒక యింటికున్న బలమైన లక్షణాలను బట్టి అది మంచి యిల్లని, మిత్రుని యొక్క సమ్మకత్వమును బట్టి అతడు మంచివాడని మనం చెబుతాం. లాభనష్టాలున్నా లేకపోయినా, నైతికంగా హితమైనది మంచిది. ఈ విషయంలో దేవుడు సర్వ పరిపూర్ణత యొక్క మొత్తమై యున్నారు. దేవుడు పరిపూర్ణుడు గనుక మంచివాడు.

దేవుని యొక్క మంచితనాన్ని నిర్వచించుచు యేసు ప్రభువు దేవుడు పరిపూర్ణుడై యున్నారని చెప్పి " మీపరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా" యుండాలని మత్తయి 5:48లో హెచ్చరించారు. దేవుడు ఇంకా ఏమైనా కానక్కరలేదు. జ్ఞానములోను శక్తిలోను, యదార్థతలోను, నీతి ప్రేమలలోను, దయాదాక్షిణ్యములలోను తదితర మంచి లక్షణములలోను ఆయనే శ్రేష్టుడు. మంచి తనము యొక్క మొత్తం అంతా ఆయనే.

దేవుడు పరిశుద్ధుడు గనుక ఆయన మంచివాడు :

దేవుని యొక్క మంచి తనాన్ని ఒక్క మాటలో వర్ణింపవచ్చును. ఆయన పరిశుద్ధుడు ! పరలోకమందున్నదూతలు ఆయన యెదుట వంగి, "యెహెూవా పరిశుద్ధుడు, పరిశుద్ధుడు పరిశుద్ధుడు" అని గాన ప్రతిగానములు చేయుదురు (యెష 6:3). పరిశుద్ధతను బట్టి దేవుడు మహనీయుడని నిర్గమ 15:11 చెప్పుచున్నది, "దేవుడు తన పరిశుద్ధ సింహాసనముపై ఆసీనుడై యున్నాడు" అని కీర్తన 47:8 చెప్పుచున్నది. ఆయన తన కార్యములన్నిటిలోను పరిశుద్ధుడు. పరిశుద్ధతయను పదమునకు ప్రత్యేకముగా యుండుటయని భావము. అందువలన ఆపదము వేరుగా యుండుటకు, ప్రత్యేకముగా యుండుటకు నిర్దేశించును. దేవుడు పాపమునుండి పాపినుండి వేరై, ప్రత్యేకముగా యున్నవాడు. తన పరిశుద్ధతలో ఆయన మానవుని నుండి హెచ్చుగా యున్నవాడు. అందువలన హెూషేయ 11:9లో "నేను మీమధ్య పరిశుద్ధ దేవుడనుగాని మనుష్యుడను కానని" ఆయన చెప్పారు. పరిశుద్ధత దేవునితో జతకూర్చబడినది. ఆయన పరిశుద్ధుడు గనుక ఆయన మన ఆదర్శమూర్తియై యున్నారు. అందువలన "నేను పరిశుద్ధుడనై యున్న ప్రకారము మీరును పరిశుద్ధులై యుండుడి" యను మాటలను మనం గ్రంథములో చదువుతాము. పరిశుద్ధత

లేకుండ ఎవడును దేవుని చూడ నేరడని హెబ్రీ 12:14లో వ్రాయబడియున్నది.

**దేవుడు నీతిమంతుడు, యథార్థవంతుడు గనుక మంచివాడు :**

దేవుని యొుక్క పరిశుద్ధత, మంచితనములను ఆయన నీతిన్యాయములతో మనం నిర్వచింపవచ్చును. "ఆయన చర్యలన్నియు న్యాయములు, ఆయన నిర్దోషియై నమ్ముకొనదగిన దేవుడు. ఆయన నీతిపరుడు యథార్థవంతుడు" అని ద్వితీ 32:4లో చెప్పబడియున్నది. దేవుని నీతి గొప్పపర్వతముల వలెనున్నదని కీర్తన 36:6 చెప్పుచున్నది.

దేవుడు నీతి పరుడనుటలో ఆయన చర్యలన్నియు న్యాయములని, ఆయనలో న్యాయప్రమాణముమనకున్నదని, దేవుడు చట్టప్రకారము చలించునని మనము గ్రహించాలి. ఆయన వంగేవాడు కాదు, పక్షపాతికాడు గాని యేది న్యాయమో దానిని బట్టియే చలించువాడు. యేది రైటో, దానినే దేవుడు ఎల్లవేళలా జరిగిస్తారు.

దేవుని యథార్థతను గూర్చి చెప్పుకోకుండా ఆయన నీతిని గూర్చి చెప్పుకొనుట అసంభవము, ఈ రెండు విడదీయరానివి. అందులననే ఆయన నీతిపరుడు, యదార్థవంతుడని ద్వితీ 32:4 చెప్పుచున్నది. ఆయన యథార్థవంతుడనుటలో ఆయన మంచివారికి, చెడ్డవారికి కూడ తమ క్రియల ఫలము నిచ్చునని తెలిసికోవాలి. ఆయన స్థాపించును (కీర్తన 7:9), సహాయము చేయును (కీర్తన 31:1), జవాబిచ్చును (కీర్త 65:5), విమోచించును (కీర్తన 34:22), నీతిమంతులకు అనేక దీవెనలిచ్చును, నలిగినవారికి ఆయన మహాదుర్గము (కీర్తన 9:9), బీదలను రక్షించును, ఆదుకొనును (కీర్తన 72 :12-14), ఆపదలలో నున్నవారిని ఆదుకొనును (యోబు 34:28), విధవరాలి పక్షమున వాదించును (యెషయా 1:17), తల్లి దండ్రి లేనివారికి న్యాయము చేయును (కీర్తన 82:3), ప్రయాసపడు వారికి సేద దీర్చును (మత్తయి 11:28), మారు మనస్సు పొందిన వానిని క్షమించును (కీర్తన 32:5), మరియు యథార్థ పరులను నీతి మంతులుగా తీర్చును (ద్వితీ 25:1).

**నీతిన్యాయములు శిక్షను కోరును :**

అయితే దేవుని నీతిన్యాయములు దుష్టులను ఆయన శిక్షించాలని కోరును. గనుక దుర్నీతిపరులపై ఆయన రౌద్రము రగులుకొనును, వారికి శ్రమయు వేదనయు కలుగునని రోమా 2:8-9 చెప్పుచున్నది. ఆయన అపవాదిని వాని అనుచరులను శిక్షించకపోతే యథార్థ వంతుడు కాడు. దేవుని ప్రతిదండన తీవ్రముగా యుండునని వర్ణించబడినది

(కీర్తన 58:9). అది భయంకరమైనది (కీర్త 76:7), వినాశకరమైనది (యిర్మీ 42:18), భీకరమైనది (హెబ్రీ 12:11). అందు వలన దుష్టుల తీర్పును శిక్షయు దేవుని నీతిన్యాయముల భాగమై యున్నది, "భూజనులకు తీర్పుతీర్చుటకై యెహోవా వేంచేయుచున్నాడు, న్యాయమును బట్టి లోకమునకు తన విశ్వాస్యతను బట్టి జనములకు ఆయన తీర్పు తీర్చును" అని కీర్త 96:13 చెప్పుచున్నది.

**శిక్ష సరిదిద్దుటకే :**

దేవుడు దుష్టులకు తీర్పు తీర్చి శిక్షించుట వారిని నాశనము చేయుటకు కాదుగాని వారిని సరిదిద్దుటకే. వారు తమ దుర్మార్గతనుండి తిరిగి, మార్పు నొంది, న్యాయము జరిగించి రక్షించ బడుటకే ఆయన శిక్షించును. "మరియు ప్రస్తుత మందు సమస్త శిక్షయు దు:ఖకరముగా కనబడునేగాని సంతో. షముగా కనబడదు. అయినను దాని యందు అభ్యాసము కలిగిన వారికి అది నీతియను సమాధానకరమైన ఫలమి చ్చును" (హెబ్రీ 12: 11). ఆత్మ రక్షింప బడునట్లు శరీరము శిక్షననుభవించునని 1 కొరింథీ 5:5 చెప్పుచున్నది.

**పరిపూర్ణ న్యాయము తీర్పులో జరిగించ బడును :**

దుష్టులు తమ దుర్మార్గతనుండి మరలు కొనకపోతే దేవుని యొక్క మహా రౌద్రమును తీర్పులో ఎదుర్కొందురు. 2 థెస్స 1:7-10, ఇట్లు చెప్పుచున్నది. "ప్రభువైన యేసు తన ప్రభావమునుకను పరచు దూతలతో కూడ పరలోకము నుండి అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై దేవుని నెరుగని వారికిని మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయున ప్పుడు మిమ్మును శ్రమపరచు వారికి శ్రమయు, శ్రమ పొందుచున్న మీకు మాతో కూడ విశ్రాంతియు అనుగ్రహిం చుట దేవునికి న్యాయమే. ఆదినమున తన పరిశుద్ధుల యందు మహిమ పరచబడు టకును విశ్వసించిన వారందరియందు ప్రశంసింపబడుటకును, ప్రభువు వచ్చిన ప్పుడు అట్టివారు ఆయన సముఖము నుండియు ఆయన ప్రభావమందలి మహిమ నుండియు పారదోలబడి నిత్యనాశనమను దండన పొందుదురు". దేవుడు నీతి న్యాయ ములను జరిగించాలంటే ఆయన దుష్టు లను శిక్షించాలి ఏలయనగా దుష్టత్వము, దుర్మార్గత అన్యాయము శిక్షించబడకుండా విడిచిపెట్టబడకూడదు. అందుకే "మనుష్యు డేమి విత్తునో ఆ పంటనే కోయునని" బైబిలు చెప్పుచున్నది (గలతీ 6:7). ఈ లోకంలో తరుచు దుష్టులు, అపరాధులు శిక్షింపబడ కుండా తప్పించుకు పోవుచున్నట్లగుపడు చున్నది. గాని తీర్పు దినమందు వారికి తగిన శిక్షను న్యాయబద్ధముగా దేవుడి చ్చును. "ఆయన ప్రతి వానికి వాని వాని

క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చును" (రోమా 2:5-6).

**దేవుని మంచి తనము వివిధములుగా యుండును :**

దేవుని ఉద్దేశ్యమును బట్టి ఆయన మంచి తనము వివిధములుగా యుండును. శిక్షకు పాత్రులైన వారి యెడల ఆయన ఓరిమి దీర్ఘశాంతమువలె ప్రదర్శింపబడును. "యెహోవా దీర్ఘశాంతుడును కృపాతిశయుడును, దోషమును అతిక్రమమును పరిహరించువాడును" అయ్యున్నాడని సంఖ్యా 14:18 చెప్పుచున్నది. "యెహోవా దయాళుడు, ఆయన కృప నిరంతరముండును. ఆయనను స్తుతించుడి"యని 1 దిన 16:34 చెప్పుచున్నది. నలుగగొట్టబడినవారి యెడలను అణగద్రొక్కబడినవారి యెడలను యున్న దేవుని మంచితనము దయా దాక్షిణ్యమని చెప్పబడినది, "ప్రభువా నీవు దయాదాక్షిణ్యములు గల దేవుడవు, దీర్ఘశాంతుడవు, కృపాసత్యములతో నిండిన వాడవు" (కీర్తన 86:15). కీర్తన 103: 8-14 ఇట్లు చెప్పుచున్నది : " యెహోవా దయాదాక్షిణ్యపూర్ణుడు, దీర్ఘశాంతుడు, కృపాసమృద్ధి గలవాడు. ఆయన ఎల్లప్పుడు వ్యాజ్యెమాడువాడు కాడు. ఆయన నిత్యము కోపించువాడు కాడు. మన పాపములను బట్టి మనకు ప్రతీకారము చేయలేదు, మనదోషములను బట్టి మనకు ప్రతిఫలమియ్యలేదు. భూమికంటే ఆకాశము ఎంత ఉన్నతముగా యున్నదో ఆయనయందు భయభక్తులు గలవారి యెడల ఆయన కృప అంత అధికముగా ఉన్నది. పడమటికి తూర్పు ఎంతదూరమో ఆయన మన అతిక్రమములను అంత దూరపరచి యున్నాడు. తండ్రి తన కుమారుల యెడల జాలిపడునట్లు యెహోవా తన యందు భయభక్తులు గలవారి యెడల జాలిపడును. మనము నిర్మింపబడినరీతి ఆయనకు తెలిసే యున్నది. మనము మంటివారమని ఆయన జ్ఞాపకము చేసికొనుచున్నాడు".

**దేవుని మంచి తనము కృపలో ప్రకటింపబడినది :**

శిక్షకు ప్రతిదండనకు పాత్రులైన వారి యెడల దేవుని దయాళుత్వము మహిమాన్వితముగా బయలు పరచబడుచున్నది. అది కృప అని పిలువ బడినది. అపరాధులు పాత్రులు కాకపోయినను వారియెడల చూపబడిన మంచి తనము, దయాళుత్వమే కృప. అట్టివారికి జీవము, రక్షణ, నీతి మంతులుగా తీర్చబడే తరుణము, మరణమునకు బదులు జీవము అనుగ్రహించబడుచున్నది. తీతు 3:5-7లో దేవుని యొక్క కృపా బాహుళ్యముల ఘనత ఇట్లు వర్ణించబడినది : "మనము నీతిననుసరించి చేసిన క్రియల మూలముగా కాక, తన కనికరము

చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను. మనమాయన కృపవలన నీతిమంతులమని తీర్చబడి నిత్యజీవమును గూర్చిన నిరీక్షణను బట్టి దానికి వారసులమగుటకై ఆపరిశుద్ధాత్మను. మనరక్షకు డైన యేసు క్రీస్తుద్వారా ఆయన మన మీద సమృద్ధిగా కుమ్మరించెను".

"ఆహా దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము, ఆయన తీర్పులు శోధింప నెంతో అశక్యములు; ఆయనమార్గము లెంతో అగమ్యములు!" (రోమా 1:33).

## రాజ్యమా ? సంఘమా ?
## (Kingdom or Church?)

సంఘమునకు బైబిలులో ఒక నిర్దిష్టమైన పేరు లేదు. యిది నీకు ఆశ్చర్యము కలిగించ వచ్చును. నిర్వచనమును బట్టి సంఘమనగా పిలువబడిన వారని అర్థము. ఈ లోకములోనుండి దేవునితో సహవాసము కలిగి యుండుటకు సువార్త యెడల విశ్వాసము విధేయత చూపగా పిలువ బడినవారే సంఘము (హెబ్రీ 5: 8-9; 2 థెస్స 1:7-9).

**సంఘ పాలన పద్ధతిని రాజ్యము సూచించును :**

లేఖనములు సంఘమును వివిధ రీతులుగా మనకు చిత్రీకరించుచున్నవి. దానిలోని సభ్యుల ఐక్యతను బట్టి అది పిలువబడినవారి సమూహము . దేవుని సేవకులు ఆత్మఫలములు ఫలించునట్లు అది ద్రాక్షతోటయనబడినది, దానిలోని సభ్యులు దేవునితోను ఒండొరుల తోను కలిగియుండు సంబంధమును బట్టి అది దేవుని కుటుంబమని పిలువబడినది, మానవుల ఆత్మల విషయమై అది అపవాదితో చేయు పోరాటమును బట్టి అది ఒక సైన్యమువలె పోల్చబడినది. దానిపాలన పద్ధతిని బట్టి అది ఒక రాజ్యమని పిలువబడినది. అది ఏకైక రాజుచే పాలించబడుచున్న ఆత్మీయ రాజ్యము.

ఇందులో వింత యేమీలేదు. నేనొక మనుష్యుడను, భర్తను, తండ్రిని, భారతీయుడను, ఉద్యోగస్థుడను, లేఖకుడను, ఒక క్రైస్తవుడను. అదే రీతిగా లేఖనములలో సంఘము వివిధ నామ

కరణములతో వర్ణించబడినది, దిగువ వాటిని గమనించుము.

**క్రీస్తు సంఘములు రోమా 16:16**

**దేవుని సంఘము అపోకా. 20:28, I కోరింథీ 1:2**

**క్రీస్తు శరీరము ఎఫెసీ 4:13**

**జీవము గల దేవుని సంఘము I తిమోతి 3:15.**

**జ్యేష్ఠుల సంఘము హెబ్రీ 12:23.**

**ఆ పదములు పరస్పరము ఒకదానికొకటి వాడబడినవి:**

క్రొత్త నిబంధనలో సంఘము, రాజ్యము అను పదములు ఒక దానికొకటి పరస్పరము వాడబడినవి, యేసు ఇట్లు చెప్పారు : "మరియు నీవు పేతురువు ; ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని నేను నీతో చెప్పు చున్నాను. పరలోకరాజ్యము యొక్క తాళపుచెవులు నీకిచ్చెదను. నీవు భూలోక మందు దేని బంధించుదువో అది పరలోక మందును బంధింపబడును, భూలోక మందు దేని విప్పుదువో అది పరలోక మందును విప్పబడును" (మత్తయి 16:18-19). సంఘము, రాజ్యమను పదములను ఒకే దాని విషయమై ఇక్కడ ప్రభువు వాడారు.

సంఘము లేక రాజ్యము క్రీస్తు పునరుత్థానుడైన తరువాత మొదటి పెంతెకొస్తు దినమందు స్థాపించబడెను, ఆదినమందు పేతురు మొదటి సువార్త ప్రసంగము చేసి, (రాజ్యపు తాళపు చెవులు వినియోగించి) దాని ద్వారములు తెరువగా మూడు వేల మంది సంఘము తో చేర్చబడిరి (అపొ.కా 2:38-47).

సంఘమునకు, రాజ్యమునకు వున్నగురుతులు ఒకటే. క్రీస్తు సంఘమునకు శిరస్సైయున్నారు (కొలస్స 1:18; ఎఫెసీ 1:23). ఆయనే రాజ్యమునకు రాజైయు న్నారు (అపొ.కా. 17:7; ప్రక 1:5; 1 తిమోతి 6:15).

ఈ రెంటిలోకి ప్రవేశము యొక్క షరతులు ఒక్కటే. "ఒకడు నీటిమూలము గాను ఆత్మమూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని" యేసు చెప్పెను (యోహాను 3:5). మానవులు ఆత్మయొక్క సువార్త ప్రకారము నీటిలో బాప్తిస్మము పొందుట ద్వారా రాజ్యములోనికి జన్మిస్తారు. పెంతెకొస్తు నాడు అపొస్తలుల బోధద్వారా పరిశు ద్ధాత్ముడు పాపులు విశ్వసించి, మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందునట్లు నడిపించెను (అపొ.కా. 2:38), అప్పుడు వారు సంఘముతో చేర్చబడిరి (అపొ.కా. 2:47). ఒకడు రాజ్యములో ఎట్లు

ప్రవేశించునో అట్లే సంఘములో కూడ ప్రవేశించును.

రాజ్యములోను సంఘములోను వున్న సభ్యులు ఒక్కరే. పరిశుద్ధులు దేవుని రాజ్యనివాసులుగా చేయబడిరని పౌలు చెప్పాడు (కొలస్స 1:13). ఆరాజ్యమే క్రీస్తు యొక్క శరీరమైన సంఘము (కొలస్స 1:18). సంఘముకు రాజ్యమునకు వున్న విత్తనము ఒక్కటే. దేవుని వాక్యమే ఆ విత్తనమని యేసు ప్రభువు చెప్పారు (మత్త 13:19). అదే విత్తనము కొరింధులో విత్తబడినప్పుడు (1కొరింధీ 15:1–3), కొరింధీయులలో అనేకులు విని విశ్వసించి బాప్తిస్మముపొందిరి. (అపొ.కా. 18:8). పౌలు వారిని దేవుని సంఘమని సంబోధించాడు (1కొరింధీ 1:2). సంఘమునకు రాజ్యమునకు వున్న విత్తనము ఒక్కటే గనుక అవిత్తనము వేర్వేరు ఫలముల నియ్యదు ఏలయనగా ప్రతి విత్తనము దాని దాని ఫలములనిచ్చును (ఆదికా. 1:11; గలతీ 6:7–8). సంఘమునకు రాజ్యము నకు వున్న చట్టములు ఒక్కటే. "తన మహిమను బట్టియు, గుణాతిశయమును బట్టియు మనలను పిలిచిన వాని గూర్చిన అనుభవజ్ఞానమూలముగా ఆయన దైవశక్తి జీవమునకును భక్తికిని కావలసిన వాటినన్నిటిని మనకు దయచేయుచున్నది" యని పేతురు వ్రాసాడు (2 పేతురు 1:3).

## సంఘము రాజ్యము యొక్క గురుతులు

| | | | |
|---|---|---|---|
| 1. | ఆరంభ స్థలము/ తేదీ | : | యె షయా 2:2–3, అపొ.కా. 2:1–47 |
| 2. | సరిహద్దులు, విస్తీర్ణము | : | దానియేలు 2:44; మార్కు 16:15 |
| 3. | దానియజమాని | : | యోహాను 18:36; మత్త 16:18 |
| 4. | దానిపాలకుడు | : | 1 తిమో 6:15; ఎఫెసీ 5:23 |
| 5. | దాని చట్టము | : | యెషయా 2:3; అపొ.కా. 2:38–47 |
| 6. | దాని తాళపు చెవులు | : | మత్త 16:19; 16:18 |
| 7. | ప్రవేశ షరతులు | : | యోహాను 3:5; అపొ.కా. 2:38–47 |
| 8. | దాని సభ్యత్వము | : | కొలస్స 1:13; కొలస్స 1:2 |
| 9. | దాని మహిమ | : | యెషయా 2:2–3, ఎఫెసీ 3:21 |
| 10. | దాని జ్ఞాపకార్ధభోజనము | : | మత్తయి 26:29; 1 కొరింధీ 11:20 |
| 11. | దాని బహుమానము | : | మత్తయి 25:34; 1 కొరింధీ 15:58 |
| 12. | దానివిమోచన సమయం | : | 1 కొరింధీ 15:24; 1 థెస్స 4:11 |

భూమి పైనున్న ఆగొప్ప సంస్థలో యుండుటకు క్రీస్తు నిన్ను ఆహ్వానించుచున్నారు (మత్తయి 11:28-30). ఆయన ఆహ్వానమును ఎందుకు అంగీకరించకూడదు ?

- ఎలెన్ వెబ్‌స్టర్

**గమనిక ::**

**సత్యవాణి T.V. కార్యక్రమములను ప్రతి బుధ, వారము సాయంత్రం 6:30 గంటలకు రక్షణ ఛానల్ లోను, శనివారం ఉదయం 8 గంటలకు ఆరాధన ఛానల్ లోను, మరియు ఆదివారం సాయంత్రం 6:00 గంటలకు శుభవార్త ఛానల్‌లోను చూడండి.**

సత్యవాక్కు మాస పత్రిక కావాలంటే సంవత్సరమునకు 50/- రూ॥లు చెల్లించవలెను

## "యెహోవా కొండలకు దేవుడేగాని లోయలకుకాదా ?

## (Jehovah is God of the Hills, but is He not of the Valleys ?)

"యెహోవా సెలవిచ్చునదేమనగా సిరియనులు యెహోవా కొండలకు దేవుడే గాని లోయలకు దేవుడు కాదని అనుకొందురు; అయితే నేను యెహోవానై యున్నానని మీరు తెలిసికొనునట్లు ఈ గొప్ప సమూహమంతయు నీ చేతికి అప్పగించెదను" (1 రాజులు 20:28).

యెహోవా మరియొక విగ్రహమైన దేవుడేయని సిరియాదేశస్థులు తలంచారు. సిరియను ఒక్కో సంగతికీ ఒక్కోదేవుడిని ఏర్పరుచు కొన్నారు. ఉదాహరణకు వారికి ఎండకో దేవుడు, వానకో దేవుడున్నాడు. యెహోవా కొండలకే దేవుడు గాని లోయలకు దేవుడు కాదని వారనుకొన్నారు. సిరియా రాజు సేవకులు అతనితో ఈలాగు మనవి చేసిరి. వారి దేవతలు కొండదేవతలు గనుక వారు మనకంటె బలవంతులైరి. అయితే మనము మైదానమందు యుద్ధము చేసిన

యెడల నిశ్చయముగా వారిని గెలుచుదుము" (1 రాజులు 20:23). గనుక ఇశ్రాయేలీయులు మైదానములో తమతో యుద్ధము చేయునట్లు సిరియనులు వారిని రెచ్చగొట్టిరి. మైదానములలో యుద్ధము చేస్తేతాము జయిస్తామని సిరియనులు నమ్మారు. ఏలయనగా వారి అంచనా ప్రకారము ఇశ్రాయేలీయుల దేవుడు కొండలకే దేవుడు గాని మైదానములకు కాదు!

దేవుని గూర్చి మనము కూడ తప్పుగా అంచనా వేస్తాము. దేవుని విషయానికొచ్చేసరికి సిరియనులవలె మనం అనేక విషయాల్లో తప్పుగా భావిస్తాము. మన జీవిత సందర్భాలకు సంఘటనలకు కొన్నింటికే మనం దేవుని పరిమితి చేస్తాము. ఉదాహరణకు మనం దేవుడు అనారోగ్యానికే దేవుడుగాని ఆరోగ్యానికి కాదనుకొంటాము. మనకేదైనా అనారోగ్యం సంభవిస్తేనే దేవుని తలంచుకొంటాము. గాని ఆరోగ్యంగా యున్నప్పుడేమి చేస్తున్నాము? మన ఆరోగ్యానికి దేవుడే కారకుడని ఎందుకు తలంచము? ఆయనకు ఎందుకు సుత్తి చెల్లించము? రోగము రాగానే దేవుని ప్రార్థిస్తాము, గాని ఆరోగ్యముగా యున్నప్పుడు ఆయనకు సుత్తి చెల్లించము. అనారోగ్యంగా యున్నపుడు మనకు దేవుడెంత కావాలో, ఆరోగ్యంగా యున్నపుడు కూడ మనకు ఆయన అంతకావాలి! ఏలయనగా "నాకు వేరుగా యుండి మీరేమియు చేయలేరని" యేసు చెప్పారు (యోహాను 15:5).

రెండవదిగా, దేవుడు కష్టసయయాల్లో దేవుడే గాని సుఖ సయయాల్లో కాదనుకొంటాము. మనము కష్టాలను, లేమిని ఎదుర్కొనుచున్నపుడు సహాయం కొరకు దేవుని అభ్యర్థిస్తాము. గాని అంతా సుఖంగా యున్నపుడు ఆయనను గూర్చి ఎందుకు ఆలోచించము? ఆర్థిక విషయాల్లో అంతా సుఖంగా కొనసాగుచున్నపుడు దేవుని అవుసరం మనకు ఇంకా ఎక్కువ యుండాలి. అంతా మంచిగా యున్నపుడు మానవుడు దేవుని మరచిపోయే లక్షణం గలవాడు . దేవుడు ఇశ్రాయేలీయులకు ఇట్లు హెచ్చరిక చేసారు: "మీరు మా సామర్థ్యము మా బాహుబలము ఇంత భాగ్యము మాకు కలుగ జేసెనని అనుకొందురేమో. కాగా నీ దేవుడైన యెహోవాను జ్ఞాపకము చేసికొనవలెను. ఏలయనగా ... మీరు భాగ్యము సంపాదించుకొనుటకై మీకు సామర్థ్యము కలుగజేయువాడు

ఆయనే" (ద్వితీ 8:17-18). దీనిని మనం జ్ఞాపకం చేసికొవాలి.

మూవడదిగా, దేవుడు కొందరికి ఆదివారం ఉదయముననే దేవుడు గాని సాయంకాలమున కాదు. దేవునికి మనం స్తుతులు కృతజ్ఞతలు చెల్లించాలని ఆదివారం ఉదయం మనం జ్ఞాపకము చేసికొం టాము. ఉదయకాలపు ఆరాధనకు వెళ్తా ము. గాని సాయంకాలపు వేళ ఆరాధనకు గైర్హాజరవుతాము. ఆయనకు మనం స్తోత్రం చెల్లింపతగదా? ఆదివారం దినమం తయు, ప్రభువు దినమే. మన యిష్టాను సారంగా సమయాన్ని గడుపుటకు అది మనదినము కాదు, ప్రభువు దినము! అపో.అ. 20:7 ఇట్లు చెప్పుచున్నది : 'ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు పౌలు మరునాడు వెళ్లనై యుండి వారితో ప్రసంగించుచు, అర్ధరాత్రి వరకు విస్తరించి మాటలాడుచుండెను." క్రైస్తవులు ఆదివారం రాత్రి కూడుకొనిన మంచి ఉదాహరణయిది.

నాల్గవదిగా, అనేకులు దేవుడు ఆదివారాన్నే దేవుడుగాని మిగతా రోజుల్లో కాదనుకొంటారు! ఆదివారమునగాక, మిగతా రోజులలో మన వేష, భాషలను గూర్చి జాగ్రత్తగా యుంటున్నామా? వారం రోజులలో మన ప్రవర్తన ఎట్లు ంటాది? ఆదివారం మాత్రమే సత్ప్రవర్తన కలిగి యుండాలని మన దేవుడు కోరుచు న్నారా? 2 కొరింథీ 3:2లో పౌలు యేమి చెప్పాడో తెలుసా? "మనుష్యులందరు తెలిసికొనుచు చదువుకొనుచున్న మా పత్రిక మీరే కారా?" యని అతడు చెప్పాడు. మనం అన్ని రోజులలో అందరికీ సజీవమైన మాదిరిగా యున్నా ము, యుండాలి.

చివరిగా, దేవుడు మరణముననే దేవుడు గాని, జీవముకు కాదని మనం తలస్తాము. మనందరికీ మరణం తప్పక సంభవిస్తాది. గనుక అందరికీ దేవుడు అవసరం. మనకు దేవుని సహాయం అదరణ అవుసరం. అయితే జీవించి యుండగానే దేవుని కలిగియుండాలనే కోరిక మనకు ఎంతో ఎక్కువగా యుండాలి. ఆయన శక్తి జీవమునకును భక్తికిని కావలసిన వాటన్నింటిని మనకు దయ చేయుచున్నందున దేవుని గూర్చినట్టియు, మన ప్రభువైన యేసును గూర్చి నట్టియునైన అనుభవజ్ఞానము మనం జీవించియుండగానే సమృద్ధిగా కలిగియుండాలి (2 పేతురు 1:3). మానవుడు పరిపూర్ణుడుగా సంతుష్టిగా యుండడానికి దేవుడు సమస్తము దయచేసియున్నారు.

- జాన్ స్టేసీ.

# సంక్షిప్త వార్తలు

2011 ఫిబ్రవరి 4,5 తేదీలలో సత్యవాణి క్రీస్తు సంఘ ఆవరణములో బోధకులకు ప్రత్యేక తరగతులు నిర్వహించబడెను. ఆయా గ్రామాలలో నూతనముగా స్థాపించబడిన క్రీస్తుసంఘ బోధకులు అనేకులు ప్రత్యేకముగా ఆహ్వానించబడిరి. వారికి సత్యవాణి బిల్డింగ్‌లో రిక్కీగూటం గారు మంచి భోజన వసతులు కల్పించిరి. క్రొత్తనిబంధన క్రైస్తవ్యమును గూర్చి రిక్కీగూటంగారు, తదితర అనుభవము కల్గిన బోధకులు చక్కటి ఉపదేశముల నిచ్చిరి, హాజరైన వారందరు రిక్కీగూటం గారి నుండి గొప్ప బైబిలు సంగతులు నేర్చుకొన్నామని తెలియజేసిరి.

2011 ఫిబ్రవరి 11వ తేదీ శుక్రవారం రాత్రి విలస గ్రామములో జరిగిన సువార్త కూటములో రిక్కీగారు మంచి వాక్యపరిచర్య చేసిరి. అక్కడ వి. బాబీగారు, వి. రాజ్ కుమార్‌గారు క్రీస్తు కొరకు కృషి సల్పుచున్నారు.

2011 ఫిబ్రవరి 12వ తేదీ శనివారం నుండి ఒక వారం రోజుల పాటు రిక్కీగారు ఒరిస్సా రాష్ట్రములో గొప్ప సువార్త సేవ చేసిరి. ఆయన భువనేశ్వర్, రూర్కెలా, బరగర్, బొలాంగిర్ మొదలగు పట్టణములు, అనేక చిన్న గ్రామములు తిరిగి క్రైస్తవులను హెచ్చరించిరి. వారితో అమెరికా నుండి వచ్చిన సోదరులు, ఎరిక్ మరియు రోబర్ట్‌గార్లు రిక్కీగారితో పర్యటించిరి, ఈ సోదరులు వికాస్ దీప్, బెంజమిన్‌నందా, సంజయ్‌నందా అను సువార్తికులతోను అనేకమైన ఒరిస్సా రాష్ట్ర సువార్తికులతోను కలసి పని చేసిరి. కొన్ని ప్రాంతములలో వారిపరిచర్యను కొందరు ప్రతిఘటించినా ఒరిస్సా రాష్ట్రములో పైనుదహరించిన సువార్తికులు బలమైన పని చేయగల్గిరి.

2011 ఫిబ్రవరి 18,19,20 తేదిలలో రాబర్ట్ గారు, ఎరిక్ గారు కాకినాడ ప్రాంతములో సువార్తపని చేసిరి. 20వ తేదీ ఆదివారం సత్యవాణి క్రీస్తు సంఘములో ఆరాధన సమయంలో ఎరిక్ గారు వాక్యోపదేశము చేసిరి. ముగ్గురు స్త్రీలు క్రీస్తులోనికి బాప్తిస్మము పొంది.

2011 ఫిబ్రవరి 23 నుండి 25వరకు మూడు రోజుల పాటు రామచంద్రపురం మండలం ఓదూరులో యున్నక్రీస్తు సంఘము తమ 16వ వార్షిక క్రీస్తు రాజ్యసువార్త కూటములు నిర్వహించిరి. ఆ కూటములలో సహో. వి. రాజు (గొల్లపాలెం),

రాజ్ విజయ్ (రాజమండ్రి) సాల్మన్ రాజు (నందిగామ), జాషువా గూటం గారు పి.యస్.ఆర్. జయపాల్ (ర్యాలి), పి.డి.బిషప్ గార్లు (మండపేట) వాక్యపరిచర్య చేసిరి. చిట్టివలస నుండి వచ్చిన మజ్జి. కృపారావుగారు తాను రచించిన పాటలను సభికులకు నేర్పించుచు, పాడుచు తనమధురమైన స్వరముతో ప్రజలను ఆకట్టుకొనిరి. ఓదూరు క్రీస్తుసంఘయువకులు, పెద్దలు, స్త్రీలు కష్టించి పని చేసి సువార్త కూటములను విజయ వంతము చేసిరి .

స్థానిక సువార్తకుడగు పులగల సుందర్రావుగారు ప్రభువు నందు నిద్రించినను ఆయన నెలకొల్పిన సంఘములో పని మాత్రము బలముగా ముందుకు కొనసాగు చున్నది. ఆయన సతీమణి శ్రీమతి విజయ ఆశీర్వాదం గారు వెనుకనుండి అన్ని విషయములలో సంఘము ఆత్మీయముగా బలముపొందునట్లు నడిపించుచున్నారు. సోదరులు బి. లోవ రాజుగారు అనేక క్రైస్తవ పాటలను రచించుచు, స్వరకల్పన చేయుచు స్థానికి సంఘమునకు నాయకత్వము వహించుచు ఓదూరులో చురుకుగా పనిచేయుచున్నారు.

RNI Regd. No. 69973/98
Postal Regd. No. VM/KD/02/2009-2011

To

From:

**SATYA VAKKU**
**P.O. Box 80, Kakinada - 533 001**

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambhamurthy St. Kakinada - 533 004

C M K